మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 20 ఏప్రిల్ 2024 పేజీలు 8

- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌యస్, బిజెపి కుమ్ముక్కు
- మాదిగల ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతాం
- కాంగ్రెస్ గెలుస్తే పాలమూరు జిల్లా అభివృద్ధిలో పరుగు
- ఢిల్లీలో మోడీ, గల్లీలో కేడి మహబూబ్‌నగర్‌కు చేసిందేమిలేదు
- మహబూబ్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో సియం రేవంత్ రెడ్డి









# కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టచ్ చేస్తే ఖబడ్దార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆధరణ చూసి వోర్వలేక ఇప్పుడు ఇప్పుడే ఆరోగ్యం కుదుటపడుతున్న మాజీ మంత్రి కెసిఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారు. ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దాదాపు 20 మంది తనతో టచ్‌లో ఉన్నారు అని కాకమ్మ కబుర్లు, పిట్ట కథలు చెబుతున్నారు. ఇవేవి వాస్తవం కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కెసిఆర్‌కు నిజంగా దమ్ముంటే ఆ 20 మంది ఎమ్మెల్యేలను టచ్ చేసి చూడు ఇక్కడ కాపల ఉన్నది హై టెన్షన్ ఫవర్‌గల రేవంత్ రెడ్డి, పొరపాటున తాకితే కాకిలాగ మాడి మసి అవుతావు అని ఆయన హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సిఎం రేంవత్‌రెడ్డి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షో, క్లాక్‌టవర్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే జి. మధుసుధన్ రెడ్డి అధ్యక్షత వహించగా కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీని ప్రజలు బండకేసి కొట్టడం వల్ల కారు కరాబైందని ఇప్పుడు అది గ్యారేజికి కూడా వెళ్ళలేని పరిస్థితి ఉందన్నాడు. ఇంజన్ పూర్తిగా పాడైపోయిన కారును తూకం వేయడానికి షెడ్‌కు తరలించాల్సిందే అన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి బిజెపి, టిఆర్‌యస్‌లు కుమ్ముక్కయ్యారు అని ఆరోపించారు. గజ్వేల్ ఫామౌస్ దొరలు గద్వాల గడిల దొరసానులు

2లో



## ప్రభుత్వ మెడికల్ కళాశాల

# మౌలిక వసతులను పూర్తి చేయాలి

### - కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులను ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సునిశితంగా పరిశీలించారు. పిడియాట్రిక్ వార్డ్, పురుషుల, స్త్రీల మెడికల్ వార్డ్, ఓపి, ఎమర్జెన్సీ వార్డు, ల్యాబ్, ఫార్మా వంటి ప్రతి విభాగానికి వెళ్లి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి రెండవ అంతస్తులో కొత్తగా చేపట్టిన నిర్మాణపు పనులను గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, కాలేజీ ఏర్పాటుకు అవసరమైన ప్రయోగశాలలు, అధ్యాపక బృందం, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు, ఔట్ పేషంట్లకు చికిత్స, ఆపరేషన్లకు అవసరమయ్యే పరికరాలు మరియు మౌలిక సదుపాయాలు (ఎన్.ఎం.సి) జాతీయ వైద్య మండలి ప్రకారం చెక్ లిస్టు తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంత మంది డాక్టర్లు, సీనియర్ రెసిడెంట్స్, టుటార్లు ఉన్నారని అడిగి తెల్సుకున్నారు. ప్రతి ఒక డాక్టర్ ఎన్.ఎం.సి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, హాజరు రిజిస్టర్ డిపార్ట్మెంట్ వారిగా ఉండాలని, బయోమెట్రిక్ ప్రతి ఒకరు వేయాలన్నారు. ఆసుపత్రిలో ఉన్న

## నా విజయానికి

# కురుమన్న ఆశీస్సులు ఉండాలి

### - శ్రీ కురుమూర్తి స్వామివారిని దర్శించుకున్న పాలమూరు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేలా ఆశీస్సులు అందజేయాలని శ్రీ కురుమన్న స్వామివారిని వేడుకున్నట్లు మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరుణమ్మ తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గంలోని శ్రీ కురుమూర్తి స్వామి క్షేత్రంలో స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కురుమూర్తి క్షేత్రానికి వెళ్లిన అరుణమ్మ మెట్ల మార్గంలో 300 మెట్లు ఎక్కి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ అనంతరం స్వామివారి దర్శనం కోసం వచ్చినట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గ్యారెంటీ అంటేనే అరుణమ్మ గ్యారెంటీ అని తెలిపారు.దేశంలోని అణగారిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపిన ప్రజానాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అలాంటి నాయకుడు మరల దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలంటే వచ్చే



మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శనివారం
20 ఏప్రిల్ 2024

## ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)



ఎవ్వరు ఎన్ని కుయుక్తులు చేసిన వారి కుట్రలు సాగవు అన్నారు. వారి కింద ప్రజలు బానిసలు కారు. వారి చెప్పు చేతుల్లో ఉండరు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే మేజార్టీ స్థానాల్లో గెలుస్తారు. పది సంవత్సరాల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెడీ వీరిలో ఏ ఒక్కరు కూడా మహబూబ్‌నగర్ జిల్లాకు చేసింది ఏమిలేదు అని ఆరోపించారు. పరిశ్రమలు గాని, ప్రాజెక్టులు కాని



పూర్తి చేయలేని బిజెపి, టిఆర్‌యస్ నాయకులకు ఈ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు అన్నారు. ఎన్నికల సమయంలో అయోమయం సృష్టించడానికి కెసిఆర్ పిట్టల దొర అవుతారం ఎత్తారు అని అన్నారు. 20 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు అని చెబుతున్న కెసిఆర్ నీవు మిద్దెక్కి డప్పు కొట్టిన నీ దగ్గరకు ఏ ఒక్కరు రారు గుర్తుపెట్టుకో అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగ అవకాశాలు లేక 1200 మంది బలిదానాలు, ఆత్మహత్యలు చేసుకొన్నారు అని అన్నారు. మూడు నెలల కాంగ్రెస్ పాలనలో 30 వేల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘన తమకే దక్కింది అని అన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు సమస్యగా ఉన్న మాదిగిల ఎస్సీ వర్గీకరణ సమస్యను ఈటు మోడీగాని, అటు కెసిఆర్‌గాని పట్టించేకోలేదు అన్నారు. ఇక ఈ బాధ్యత తాను తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎబిసిడిల వర్గీకరణ కోసం పార్లమెంట్ అవసరమైతే సుప్రింకోర్టు దాకా పోరాడతానని స్పష్టం చేశారు. అదే విధంగా కుల గణన చేపట్టడం ద్వారా బిసిలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాము అన్నారు. మహబూబ్‌నగర్‌లోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా తీసుకరాలేని డికె అరుణ తాను మాత్రం జాతీయ బిజెపి ఉపాధ్యక్ష పదవి తెచ్చుకుందని ప్రజా సేవ కంటే తన స్వార్థ ప్రయోజనాలే ఆమెకు ముఖ్యమనే విమర్శించారు. మహబూబ్‌నగర్‌లో సాగునీటి ప్రాజెక్టులు పూర్తికావాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రావాలన్నారు. తాను మహబూబ్‌నగర్ ప్రజలకు సాధ్యం కాని చందమామ అడగడం లేదు, ఆస్తులు అంతస్తులు అడగడం లేదు. ఇక్కడి ప్రజల సంతోషం కోసం రెండు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్‌ను గెలిపించండి అని అడుగుతున్నా అని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగతంగా మంచి మనిషి అయినప్పటికిని ఈ ఐదేళ్ళల్లో ఆయన పాలమూరుకు చేసింది ఏమి లేదు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం పంద్రాగష్టు లోగా ముదిరాజ్ ముద్దుబిడ్డకు మంత్రి పదవి కట్టపెడతాను అని మరోసారి హామీ ఇచ్చారు. ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ తనకు రాజకీయాలకన్న ప్రజాసేవే ముఖ్యమన్నారు. ఇతర పార్టీల అభ్యర్థుల వలె తనకు ఎలాంటి వ్యాపారాలు లేవు అని, దందాలు లేవుఅని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి చెందాలి అంటే తనను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మేలు యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, అనురూద్‌రెడ్డి, చిట్టెం ఫర్నికారెడ్డి, జి. మధుసుదన్ రెడ్డి, వాకిట శ్రీహరి, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డా॥ మల్లురవి, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమన్న ఆశీస్సులు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. దేశంలో అన్ని రంగాల సంక్షేమంకోసం కృషి చేస్తున్నది మోదీనే అంటూ తెలిపారు. గ్రామ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. మహబూబ్‌నగర్ అన్నిరకాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నానున్నారు.రాబోయే ఎన్నికల్లో దేశం కోసం మోదీ, పాలమూరు కోసం అరుణమ్మ ను గెలిపించాలని కోరారు.మద్దూరు గ్రామానికి చెందిన విద్యావేత్త లక్ష్మీ కృష్ణారెడ్డి డీకే అరుణమ్మ సమక్షంలో బిజెపిలో చేరారు. అంతకుముందు స్వామివారి దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు అరుణమ్మ, ఇతర నాయకులకు శాలువాలతో సత్కరించి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.ఆమె వెంట పార్లమెంటు ఇంచార్జ్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి నాయకులు కురువ రమేష్ దశరథ్ డాక్టర్ రాము డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి నరేందర్ జి శేఖర్ బాలస్వామి యాదవ్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలిక వసతులను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పరికరాలు సరిగా పని చేస్తునయా లేదా చెక్ చేసుకోవాలన్నారు. అవుట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ ఎంత మంది ఉన్నారో అడిగి తెల్సుకున్నారు. పేషంట్స్ ఆసుపత్రిలో ఎప్పుడు అడ్మిట్ అయ్యారని సంబంధిత చెక్ లిస్టను తయారు చేయాలన్నారు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, పెయింటింగ్, మరమ్మత్తులు ఏమైనా ఉంటే సరిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి, సూపరింటెండెంట్ కిషోర్, టి.ఎస్.ఏం.ఐ.డి.సి ఈఈ జైపాల్ రెడ్డి, ఎ.ఈ రహీమ్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## చల్లా వంశీచందర్ రెడ్డి నామినేషన్ వేసిన శుభ సందర్భంగా అభినందనలు

### - టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** కల్లా కపటం లేని, నిష్కళంక వ్యక్తిత్వం, ప్రతీ ఒక్కరినీ పేరు పెట్టి, అన్నా అని పిలిచే మనసున్న మఘుమహారాజు %ణతీ%.వంశీ చంద్ రెడ్డి అన్నకు శుక్రవారం రోజు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యుడిగా నామినేషన్ వేసిన సందర్భముగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, మీకు ఆ ఆదిదంపతుల, ఆదర్శ దంపతుల ఆశీస్సులు ఉన్నాయని ఆశిస్తూ, అదేవిదంగా మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటరు మహాశయుల ఆశీస్సులు మీకు ఉండాలని కోరుతూ, మీరు రాబోయే ఎన్నికలలో విజయుడవై, మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి వన్నె తీసుకవస్తావని, మీకు అంతా మంచే జరగాలని, సానుకూల దృక్పథం తో, మన తెలంగాణ ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి అన్నగారి చేతుల మీదుగా మీరు నామినేషన్ వేసే శుభ సందర్భముగా శుభాశీస్సులు తెలియజేస్తూ, విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కోరుతూ మీ విజయంలో మేమూ బాగాస్వాలమవుతాము అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని చెన్నారం గ్రామంలో శనివారం రేవల్లి గోపాల్పేట మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొంటారని ఉదయం 9 గంటలకు కార్యక్రమం మొదలవుతుందని మండలంలోని గ్రామాల అన్ని స్థాయిలలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

## చెక్ పోస్ట్ దగ్గర 1,50,000 సీజ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా బిజినపల్లి మండలం గుడ్ల నర్వ గ్రామానికి చెందిన ఎం శ్రీశైలం దగ్గర ఎలాంటి ఆధారాలు లేకుండా 1,50,000 తీసుకొని కారులో వెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బిజినాపల్లి మండలం గుడ్ల నర్వ గ్రామానికి చెందిన ఏం శ్రీశైలం కారులో 1,50,000 ఎలాంటి ఆధారం లేకుండా మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి వస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు ఎన్నికల నిబంధన ప్రకారం జిల్లా ఉన్న అధికారుల ఆదేశానుసారం 50 వేల రూపాయలకు మించి డబ్బులను ఎవరు తీసుకెళ్లకూడదని ఒకవేళ తీసుకొని వెళ్లాలనుకుంటే ఖచ్చితమైన ఆధారాలు చూయించి తీసుకువెళ్లాలని ఎస్సై ప్రజలకు సూచించారు

## జమ్ములమ్మ దేవాలయంలో పూజలు



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల మండలం జమ్మిచేడు గ్రామంలో వెలిసిన నడిగడ్డ భక్తుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయంలో శుక్రవారం విశేషంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ కర్ణాటక ప్రాంత భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఈవో పురందర్ ఆధ్వర్యంలో త్రాగునీరు ఇతర వసతులు కల్పించారు. ఈ సందర్భంగా సూర్య రిపోర్టర్ జి వెంకటేశ్వర్లు పద్మమ్మ, పూజలు నిర్వహించారు.

## పీయూలో ముగిసిన వికసిత్ భారత్ పోటీలు




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ పీజీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో వికసిద్భారత్ 2047లో భాగంగా వాలంటీర్స్‌కు శుక్రవారం వివిధ పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ మాట్లాడుతూ, వ్యాసరచన, వక్తృత్వ, బృంద చర్చల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందుతుందని, ఫలితంగా దేశాభివృద్ధికి ఏ విధంగా యువత ఉపయోగపడుతుందనేది తెలుస్తుందని అన్నారు. ఈనెల 27న జరిగే కార్యక్రమంలో విజేతలను ప్రకటించి నగదు బహుమతి ఇస్తామని అన్నారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎస్ రవికుమార్, డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ శివకుమార్ సింగ్, గాలేన్న,జ్ఞానేశ్వర్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు : ఎస్సై మురళి



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా శాంతియుత వాతావర ణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ మురళి తెలిపారు. మరికల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన జిన్నారం, బుడ్డగాని తండా గ్రామాలలో ఎస్సై మురళి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు శుక్రవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి గడ్డి వాము దగ్ధం



**మరికల్** మండలం మాధవరం గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి గడ్డివాము దగ్ధమైనది. గ్రామానికి చెందిన బర్ల వెంకట్ రెడ్డి తన పొలంలో గడ్డివాము వేసుకోవడం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం గడ్డివాముకు విద్యుత్ తీగలు తగలడం వల్ల గడ్డివాము పూర్తిగా దగ్ధం అయింది.

## 21న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9,వ తరగతి బ్యాక్ లాగ్ అర్హత పరీక్ష



**లింగాల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లింగాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో ఈ నెల 21న బ్యాగ్ లాగ్ అర్హత పరీక్ష నిర్వహనకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి శుక్రవారం తెలిపారు. 6,7,8,9,వ తరగతుల బ్యాగ్ లాగ్ అర్హత పరీక్ష 2024 - 25 సంవత్సరం ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న 440 మంది విద్యార్థులకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఆన్ లైన్ లో హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్షకు వచ్చే సమయంలో విద్యార్థులు రైటింగ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధార్ కార్డు, హాల్ టికెట్, వాటర్ బాటిల్ వెంబడి తెచ్చుకోవాలని సూచించారు.

## జంగం రెడ్డిపల్లిలో బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం



**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** అమ్రాబాద్ మండలం జంగి రెడ్డి పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ అమ్రాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ సహ కారంతో ఈరోజు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తా అని మోసం చేసిన సందర్భంగా ప్రజలు ఈ ఎంపీ ఎలక్షన్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్పడం జరుగుతుంది అదే రేషన్ కార్డు ఉంటే నరేంద్ర మోడీ ఇచ్చే ఫ్రీ బియ్యం మాకు వచ్చేవి కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వలన మాకు అవకాశం లేకుండా పోయింది కావున కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు ముందుకు వచ్చి బిజెపి నాయకులకు మాట ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు మొగిలి గణేష్ కంచర్ల అజయ్ వెలిజాల అభిరామ్ ఎలిజాల హనుమంతు మెడమోని నాగరాజు నల్లగంతుల రాఖి గుండాల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బండారావి పాకుల గ్రామాన్ని (ఆర్అండ్ఆర్ సెంటర్)ను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**: ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి**





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి కొత్త బండరా విపకుల గ్రామంలో పర్యటించారు,ఈ సందర్భంగా కొత్త గ్రామంలో నూతన గృహాలు నిర్మించుకున్న బాలస్వామి, రాజాపురం నరసింహ, రాంరెడ్డి, శివయ్య, రమేష్లకు చెందిన గృహప్రవేశాలకు ఆయన హాజరయ్యారు, గ్రామస్తులు తమకు సంబంధించిన పలు సమస్యల పై ఎంఎల్ఏకు వినతి పత్రాలు అందజేశారు. ఈ విషయమై ఎంఎల్ఏ తుడి మేఘ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో ముంపు నాకు గురై ఆర్ అండ్ ఆర్ సెంటర్ పునరావాస గ్రామమైన కొత్త బండరావి పాకుల గ్రామం పై ప్రత్యేక దృష్టిసారించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రాజెక్టు కోసం ఇండ్లు,భూములు సర్వస్వం కోల్పోయిన అందరి అభివృద్ధి కోసం తాను గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, కార్యక్రమంలో ఆయన వెంట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీల రెడ్డి, సుల్తాన్, సురేష్ గౌడ్, రాజు, బాల్ రెడ్డి, తిరుపతయ్య, సురేందర్, లింగస్వామి, శేఖర్, హెూటల్ మల్లేష్, తెప్ప మాధవ్ పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పక్కాగా లెక్కించాలి

## - ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో ఆయన సమీక్షించారు. ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన, కమిటీలు, బృందాలు ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎఫ్ఎస్‌టి బృందాలు వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్, ఎంసీఎంసి బృందాలు జిల్లాలో సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించేలా నోడల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వి.ఎస్.టి., వి.వి.టిలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు ఆయా వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలని అన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్ లు, రిజిష్టర్ లు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని వారు స్పష్టం చేశారు. అనుమతి తీసుకున్న వాహనాలు కంటే ఎక్కువ ఉపయోగించిన ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలని అన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించ రాదని, ఆ అభ్యర్థి వ్యయం లో ఖర్చు నమోదు చేసి అనుమతులు రద్దు చేయాలని అన్నారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించేటపుడు ప్రింటర్ మరియు ప్రచురణకర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రకటనలు ఎన్నికల సంఘం విడుదల చేసిన ధరల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం పంపిణీ పై ప్లయింగ్ స్క్వాడ్ లు, ఎస్.ఎస్.టి లు తనిఖీ లు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఉచితంగా అంద చేసే కానుకలు చీరలు, కుట్టు మిషన్ లు, స్పోర్ట్స్ కిట్ లు, గడియారం లు, బొమ్మలు, టార్చి లైట్ లు, గొడుగు లు, ఆభరణాలు, సైకిల్స్, కాస్మెటిక్స్, స్కూల్ బ్యాగ్ లు, సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, టీ షర్ట్ లు, మిక్సీ గ్రైండర్ లు వంటివి పంపిణీ చేయకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి, సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్యయ పరిశీలన అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. అనుమానాస్పద బ్యాంక్ లావా దేవీ లు,10 లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, ఆన్లైన్ ద్వారా మల్టిపుల్ లావా దేవీ లపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఐన్ కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదు లో సమన్వయము తో పని చేయాలని అన్నారు. ఎం సి ఎం సి కమిటీ ద్వారా రోజువారి దిన పత్రికల్లో వచ్చే పేయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియా పై పర్యవేక్షణ పటిష్టంగా ఉంచాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్ టి, బృందాలు, వి.వి.టి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసే అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశం లో మహబూబ్ నగర్ జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిణి ,జిల్లా సహకార అధికారి పద్మ,మహబూబ్ నగర్ జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, నారాయణ పేట జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి కె.కోదండ రాములు, 7 అసంబ్లీ సెగ్మెంట్ల సహాయ వ్యయ పర్యవేక్షణా అధికారులు, అకౌంట్ అధికారులు, ఎఫ్.ఎస్.టి.,వి.ఎస్.టి.,వి.వి.టి,ఎస్.ఎస్.టి బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు చేసే ఖర్చులను జాగ్రత్తగా నమోదు చేయాలి

## - ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ అధికారులకు ఆదేశించారు. నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్ శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లాలో పర్యటించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్ మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లు పర్యవేక్షించారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు , ఆర్.డి.ఓ రామ్ చందర్ , అదనపు ఎస్పి గుణశేకర్, అన్ని టీంల నోడల నోడల అధికారులు, ఎం.సి.ఎం.సి టీం , అకౌంటింగ్ టీం సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎండీ మగ్దం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా అచ్చంపేట నియోజక వర్గానికి చెందిన ఎండీ మగ్దం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య రక్షణకు, రిజిష్టర్ ఫార్మాసిస్ట్ ల సంక్షేమానికి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు అహర్నిశలు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎండీ మగ్ధం మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి ఫార్మసిస్ట్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో జిల్లా మండల స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఫార్మసిస్ట్ ల సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదే విధంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని ఫార్మసిస్ట్ లకు ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు జిల్లా అధ్యక్షుడిగా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని నియమించడంతో ఈ ప్రాంత నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## పండిచిన వరి ధాన్యాన్ని నాణ్యతగా తీసుకురావాలి

### - జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్.పుష్పమ్మ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతులు పండించిన వరి ధాన్యంకు మంచి గిట్టుబాటుధర రావాలంటే పండించిన వరి ధాన్యాన్ని నాణ్యతగా తీసుకురావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్.పుష్పమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కోసిన వెంటనే మార్కెట్ యార్డ్ కు తీసుకోని రాకుండా మట్టి పెడ్డలు, తాలు, ఇతర గింజలు ఏమి లేకుండా బాగా శుభ్రం చేసి ఆరబెట్టుకొని మార్కెట్ యార్డ్‌కు తీసుకొని వస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్.పుష్పమ్మ రైతులకు తెలియజేశారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న చిన్నారెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త బండరాయిపాకుల గ్రామంలో కొత్తకోట రాంరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు బాలస్వామి రెడ్డి సుబ్బారెడ్డి జి సుబ్బారెడ్డి గోవర్ధన్ రెడ్డి జైపాల్ రెడ్డి నాగం పార్వతి రెడ్డి కేశవులు శ్రీశైలం రమేష్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన ఓటర్ జాబితా, తహసిల్దార్ లక్ష్మి దేవి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎంపీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల ఓటర్ జాబితా పూర్తి అయింది అని రేవల్లి తహసిల్దార్ లక్ష్మి దేవి తెలిపారు.తమ పరిధిలోని పన్నెండు గ్రామ పంచాయితీ లలో కలిపి మొత్తం 18435 ఓటర్లు ఉన్నారని,వారిలో పురుషులు 9262 మంది , స్త్రీలు 9173 మంది ఉన్నారు . ,ఇతరులు(మూడవ జండర్) ఎవరు లేరని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓటర్ జాబితా సవరణకు సహకరించిన అందరూ అధికారులకు అభినందనలు తెలిపారు.

## నాసాలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మహబూబ్ నగర్ విద్యార్థిని, విద్యార్థులు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో రెండవ బ్రాంచ్ ఇటీవల వెలువడిన నాసా స్పేస్ కాంటెస్ట్ 2023 - 2024 ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉపనివాష్ ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి మొదటి బహుమతి పొందారు ఈ సందర్భంగా పాఠశాల ఏ జీ ఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ మదన్, ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యతోపాటు, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదవాలని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. సమయపాలన, కార్య దీక్షిత వంటి మంచి లక్షణాల అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత వ్యక్తులుగా సైంటిస్టులుగా నాసా వంటి వాటిలో ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలను చేరాలని వారం కోరారు ఈ బహుమతి పొందిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , ఏ జీ ఎం భాస్కర్ రెడ్డి, కో ఆర్డినేటర్ మధుసూధన్, ప్రిన్సిపాల్ శ్రీధర్, సి ఇన్చార్జ్ అనురాధ నాసా ఇంచార్జి షాహీన్ పాల్గొనారు.

## గ్రామాభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయరాదు : ఎంపీడీవో వెంకట్రాములు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామాభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయరాదని, ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఎంపీడీవో వెంకట్రాములు, పంచాయితీ కార్యదర్శికి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ముకురాల గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, రోడ్లపై పారుతున్న నీటిని చూసి ఇంటి యజమానులను ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు, ప్రజలకు అవగాహన కల్పించి15 రోజులలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని ఆదేశించారు, గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు, విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజనం పరిశీలించారు, అంగన్వాడి సెంటర్లో పిల్లల హాజరు శాతం చూసి అభినందించారు, అనంతరం నర్సరీలో పెంచుతున్న 50 వేల మొక్కలు పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని అభినందించారు, ఆయన వెంట కార్యదర్శి పరశురాములు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సలేశ్వరం జాతరలో త్రాగు నీటి వసతి కల్పన : డిప్యూటీ ఈఈ హేమలత



**లింగాల,మేజర్ న్యూస్:** నల్లమల అటవీలోని లింగాల మండల పరిధిలో గల అప్పాపూర్ చెంచుపెంట పరిధిలో గల సలేశ్వరం లింగమయ్య జాతరలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్రాగు నీటి వసతి కల్పనకు చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ ఈఈ హేమలత తెలిపారు. శుక్రవారం అప్పాయి పల్లి నుండి గిరిజ గుండాల వరకు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంచుల ఆరాధ్య దైవమైన సలేశ్వరంలో వెలసిన లింగమయ్య జాతర ఈనెల 22 నుండి 24 వరకు జరిగే ఉత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశం నలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారని వారికి ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నల్లమల అడవుల్లో కాలినడకన వెళ్లి లింగమయ్యను దర్శించుకునే భక్తుల కోసం మూడు రోజులపాటు ప్రతిరోజు మన్ననూరు నుండి ఫరహాబాద్ మీదుగా నీటి ట్యాంకర్ ద్వారా 20 ట్రిప్పులు నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అప్పాయి పల్లి మధ్య గిరిజ గుండాలు రెండు ట్యాంకుల ద్వారా ప్రతిరోజు నీటిని అందజేస్తమన్నారు. నల్లాలు ఉన్న ట్యాంకర్ ను గిరిజ గుండాల వద్ద ఉంచి గ్రామపంచాయితీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అందజేస్తామన్నారు. పుల్లయ్య పల్లి వద్ద, రాంపూర్ ఆటో స్టాండ్ వద్ద, రాంపూర్ మర్రిచెట్టు బస్ స్టాప్ వద్ద, రాంపూర్ గుట్టపైన 5వేల లీటర్ల సామర్థ్యం గల 10 నల్లాలున్న తెల్ల ట్యాంకులను ఆయా చోట్ల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టమన్నారు. మండు వేసవిలో దట్టమైన అడవిలో కాలడకన వచ్చే భక్తుల దాహార్తి తీర్చడానికి ప్రణాళిక రూపొందించి పకడ్బందీ అమలు చేయడానికి అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు ,డబ్ల్యూఎస్ ఏఈ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల నిల్వల తనిఖీ






**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం సక్రియ నాయక్ ఇటిక్యాల మండలం లోని ఎరువుల దుకాణాలైనా ఎర్రవల్లి చౌరస్తా నందు బికే ఎస్, కోరమండల్, బాబా ట్రేడర్స్ జింకలపల్లి స్టేజి మరియు ఉదండాపురం శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ రసాయన ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి ఎరువుల నిల్వలను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది. ప్రస్తుతం రైతులకు కావాల్సిన అన్ని రకాల రసాయన ఎరువులు నిల్వలు ఉన్నట్లు గమనించడం జరిగింది. దుకాణదారులు ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎరువులను రైతులకు ఈపాస్ యంత్రం ద్వారానే ఆధార్ కార్డు తీసుకొని ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మార్పీ ధరలకే క్రయవిక్రయాలు జరపాలని ఆదేశించనైనది అలాగే కంపెనీ నుంచి కేటాయించిన ఇన్వాస్లను ఈపాస్ లో పొందుపరిచి నా తర్వాతనే ఎరువులు రైతులకు అమ్మాలి రసీదు తప్పక ఇవ్వాలి లేనియెడల అట్టి వారి పైన రసాయనాక రసాయనిక ఎరువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగును. ఏం సక్రియ నాయక్ ఏ డి ఏ తదితరులు పాల్గొన్నారు.

## టీ పిఎల్- బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో శ్రీ రామ నవమిని పురస్కరించుకుని నిర్వహించినటువంటి టీపీఎల్- క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా గెలుపొందిన టీమ్ లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ యొక్క బహుమతుల శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి దాత: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి మొదటి బహుమతి 40,000 /- వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతి దాత: బీరం రాజశేఖర్ రెడ్డి (బ్రహ్మ రెడ్డి హాస్పిటల్ పెబ్బేరు.) 30,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. షీల్డ్ ల ధాత: మాజీ ఎంపీటీసీ పలుస రాజా గౌడ్. టీ పీ ఎల్ విన్నర్ టీం తాడిపత్రి టీం. రన్నర్స్ టీం కేతేపల్లి టీం ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే అశన్న, శ్రీరంగాపూర్ సింగిల్ లో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, తాటిపాముల ఎంపీటీసీ పార్వతమ్మ వెంకటయ్య నాయుడు, తాటిపాముల కాంగ్రెస్ నాయకులు సురేష్, అంజి, మధు మరియు ఆయా టీం ప్లేయర్స్ మరియు తాటిపాముల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి నామినేషన్ కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**మాగనూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం మాగనూరు మండలం కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున వాహనా ల్లో మిత్రులకు వెళ్లారు. వెళ్లిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, శివరాం రెడ్డి,బాలుదాసు వేణు గోపాల్, కృష్ణయ్య ,గోవర్ధన్ గౌడ్, ఉదయ్ కుమార్ శెట్టి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం క్షేత్రం
# ప్రకృతి సోయగాల నిలయం



- చెంచుల పూజలందుకునే లింగమయ్య
- పగలు సైతం ఈ లోయలో చీకటే
- మరో అమర్నాథ్ యాత్రగా ప్రాచుర్యం పొందిన సలేశ్వరం
- 22 నుంచి 24 వరకు చైత్ర పౌర్ణమికి బ్రహ్మోత్సవాలు





**లింగాల,మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి సోయగాల మధ్య వెలసిన క్షేత్రం సలేశ్వరం. నింగి నుండి నేలకు జాలువారే సెలయేరు ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇక్కడి నీరు మండువేసవిలోనూ చల్లగా ఉంటూ తాకితే ఎంతో హాయిని ఆనందాన్ని కలిగిస్తుంది. చెంచులకు వేసవి విడిదిగా ఉండే ఈ ప్రాంతం సర్వేశ్వరంగా గతంలో ప్రసిద్ధి చెందింది. కాలక్రమేణా ఈ క్షేత్రమే శైలేశ్వరంగాను, సలేశ్వరంగాను పిలవబడుతుంది. శైలమంటే కొండ అని, కొండలో ఈశ్వరుడు ఉన్నందున శైలేశ్వరం అని అదేవిధంగా సెల అంటే జలపాతం (కొండవాగు) అని పిలువబడుతొంది.ఈ ప్రదేశంలో ఈశ్వరుడు ఉన్నందున సలేశ్వరం అని పిలువబడుతున్నట్లు తెలుస్తోంది. నీరు పారే పైభాగాన్ని పుష్కర తీర్థమని మిగతా ప్రాంతాన్ని సర్వేశ్వర తీర్థంగా చెబుతుంటారు. ఈ తీర్ధానికి పడమర వైపు 10 అడుగుల ఎత్తులో గుహాలయమే శనీశ్వరాలయం. ఇక్కడున్న గర్భాలయ ముఖ మండపాలకు మధ్యగల గోడను చరిత్రకారులు పరిశీలించి క్రీ.శ. 6-7శతాబ్దాలకు చెందినదిగా భావిస్తున్నారు. ఆలయం కుడి వైపున మూడు అడుగుల వీరభద్ర విగ్రహం ఉంది. లింగాల మండలంలోని అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలో గల నల్లమల అడవుల్లోని లోయల మధ్య ప్రకృతిసోయగాల నడుమ చూడముచ్చటగా ఉన్న సలేశ్వరం క్షేత్రంలో ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమి రోజున ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. అభయరణ్యంలో వణ్యప్రాణులకు ప్రాణహాని కలుగకుండా, అటవీకి నష్టం వాటిల్లకుండా అటవీశాఖ అధికారులు పలు ఆంక్షలు విధిస్తూ 22 నుంచి 24 వరకు కేవలం మూడు రోజుల పాటు మాత్రమే ఉత్సాహాలకు అనుమతి ఇచ్చారు. ఇక్కడ వెలిసిన లింగమయ్య స్వామిని పూజించడానికి వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారు.దట్టమైన అడవుల్లో ఉన్న సలేశ్వరం క్షేత్రానికి ఇప్పటివరకు రోడ్డు నిర్మించలేదు.సలేశ్వర క్షేత్రానికి వెళ్లేందుకు రెండు మార్గాలు ఉన్నాయి. లింగాల మండల కేంద్రం నుండి అప్పాయి పల్లి మీదుగా గిరిజగుండాల వరకు ప్రవేట్ వాహనాలను ఆశ్రయిస్తారు. అటునుండి సలేశ్వరం క్షేత్రానికి సుమారు 8 కిలోమీటర్లు దట్టమైన నల్లమల అడవిలో రాళ్లు రప్పలు పొదల మధ్య నడవాల్సి ఉంటుంది. పూర్తిగా కాలీ బాటనే ఉండడం విశేషం. మరో దారి హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిలో ఫరహాబాద్ గేట్ నుండి లోపలికి వెళ్లేందుకు మార్గం ఉంది. రాంపూర్ నుండి వాహనాలు కొద్దిదూరం వెళ్లి ఆగిపోవాల్సి ఉంటుంది. అక్కడి నుండి లోయలో దిగుతూ సుమారు 5 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది. పూర్తిగా అడవిలో ఉన్నందున ఈ క్షేత్రంలో పూజా కార్యక్రమాన్ని చెంచులే నిర్వహిస్తారు. చెంచులే వాలంటీర్లుగా ఉంటూ వచ్చిన భక్తులకు సహాయసహకారాలు అందిస్తారు. లోయలో 2 కిలోమీటర్ల దిగువన లింగమయ్య స్వామి వెలసి ఉన్నాడు. స్వామికి ఎదురుగా 300 అడుగుల ఎత్తు నుండి జలపాతం దుకుతూ ఉంటుంది. నింగి నుండి నేలకు జాలువారే నీరు గుండంలోకి చేరుతుంది. భక్తులు అక్కడికి వెళ్లి స్నానం చేసి పూజలు చేస్తారు. పగలు సైతం ఈ లోయలో చీకటిగానే ఉంటుంది.అందువల్ల జనరేటర్ ను ఏర్పాటు చేసి ఇక్కడ విద్యుత్ దీపాలను వెలిగిస్తారు. ఐటిడిఏ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఈ లోయ మార్గంలో ఒక్కొక్కరు నడవడానికి మాత్రమే దారి ఉంటుంది. సలేశ్వరానికి వచ్చే భక్తులు దారి పొడువునా నీ దర్శనానికి వస్తున్నాం లింగమయ్య , ఓం నమశ్శివాయ అంటూ నినాదాలు ఇస్తారు. దర్శనం చేసుకున్న తర్వాత తిరిగి వెళ్లేటప్పుడు వెళ్ళొస్తాం లింగమయ్య అంటూ అప్పగింతలు చేస్తారు. మండు వేసవిలో కాలినడకన ఈ క్షేత్రానికి తరలివస్తున్నందున దారి పొడవునా మంచినీటి వసతి కల్పించడంతోపాటు కొన్ని స్వచ్ఛంద సంస్థల వారు అన్నదాన కార్యక్రమాలను చేపడుతారు. లింగాలలో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా విమాన రథోత్సవం దర్శించి భక్తులు సలేశ్వర క్షేత్రానికి అప్పాయి పల్లి మీదుగా బయలుదేరుతారు. వయోలింగ భేదం లేకుండా భక్తులు రాత్రి పగలు కాలినడకన రావడం ఈ క్షేత్రం ప్రత్యేకత. ఎంతో ఎండ వేడిమి ఉన్న తాగడానికి నీరు లేకున్నా ఎంతో ఉత్సాహంగా ప్రజలు ఈ క్షేత్రాన్ని తిలకించి తమ మొక్కులు తీర్చుకుంటారు. సలేశ్వరం మరో అమర్నాథ్ యాత్రగా ప్రాచుర్యం పొందింది.

## ఘనంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్ జన్మదిన వేడుకలు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కల్లూరి గోవర్ధన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ జన్మదిన వేడుకల్లో నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ పాల్గొని గోవర్ధన్ కి శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది ఈ జన్మదిన వేడుకల్లో మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఆత్మకూరు మండలం అధ్యక్షులు పరమేష్, అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మక్తల్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నూరుద్దీన్, పట్టణ సీనియర్ నాయకులు కావలి తాయప్ప, మక్తల్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజుద్దీన్, మక్తల్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉసాముద్దీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుంతల రవికుమార్, బోయ నరసింహ, ఓబులేష్, వాకిటి అశోక్,డీజే అనిల్, శ్రీను,వాకిటి శేఖర్, సాదిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనిప్రదేశాల్లో టెంట్లు, మంచి నీరు ఏర్పాటుచేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్**





**నారాయణపేట మేజర్ న్యూస్ :** గ్రామీణఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు నీడకోసం టెంట్లు, త్రాగడానికి మంచినీరు ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య డిమాండ్ చేశారు. మద్దూర్ మండలం మద్దూర్, చింతల్ దిన్నె , ఖాజీపూర్ గ్రామాల్లో ఉపాధి కేంద్రం దగ్గర ఒంద్రు మాట్టి తీస్తున్న కూలీల తో మాట్లాదారు. ఉపాధి హామీ చట్టం లో పనిచేసిన పదిహేను రోజుల్లో డబ్బులు చెల్లించాలని ఇప్పుడున్న ప్రభుత్వం 8,10 వారాలు గడిచిన ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించడం లేదన్నారు. పని చేస్తున్న ప్రదేశాల్లో నీడ కోసం టెంట్లు , వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ పాకెట్స్ , మంచినీళ్ల అందించాలి. అందుకోసం గ్రామపంచాయతి ట్యాంకర్ల ద్వార నీరు అందించేవిధంగా విధంగా కలెక్టర్ అదేశించాలని డిమాండ్ చేశారు .ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మద్దూర్ మండల కార్యదర్శి హన్మంతు, జిల్లా ఉపాద్యక్షులు శివకుమార్, సాధు, హన్మంతు, కూలీలు శ్రీనివాస్ రెడ్డి, రాములు, రాజు, చిన్న కిష్టప్ప, సూరమ్మ,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి పత్రం



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని ముంపు గ్రామం బండరాయిపాకుల సంబంధించిన నూతన పునరావాస గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం ఖాళీగా ఉంచిన జిరో స్థలాలు, ముంపు భాదితుల నిర్మాణం కోసం ఉంచిన ఇండ్ల ఖాళీ స్థలాలను,అక్రమంగా ఆక్రమించుకున్నారని తెలిసి స్థానిక తహసీల్దార్ లక్ష్మి దేవి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ను తనికి కోసం పంపించారు,ఆయన గ్రామానికి వచ్చి కబ్జా స్థలాలు పరిశీలించగా గ్రామస్తులు వెళ్లి మాట్లాడారు.అనంతరం వారు మండల కేంద్రానికి వెళ్లి అక్రమంగా ఖాళీ స్థలం లను కబ్జా చేసిన చర్యలు తీసుకోవాలని బండరాయిపాకుల గ్రామానికి చెందిన నాయకులు గ్రామస్తులు శుక్రవారం మండల తహసిల్దార్ లక్ష్మీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండరాయపాకుల గ్రామస్తులు సుబ్బారెడ్డి, మెద్దె స్వామి, శివారెడ్డి ,నరసింహారెడ్డి ,జయపాల్ రెడ్డి, సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూల రథోత్సవం



**చారకొండ మేజర్ న్యూస్ :** రెండవ అపర భద్రాదిగా పేరుగాంచిన సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా శుక్రవారం అభిషేకాలు అర్చనాదులు శివ దత్తాత్రేయ పరశురామ అమ్మవారి ఆలయంలో అర్చనాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున వివిధ రకాల పూలతో రథోత్సవాన్ని అలంకరించి రామనామ స్మరణతో రథోత్సవాన్ని లాగారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవంలో వివిధ గ్రామాల నుండి పాల్గొన్నారు. సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ నిరంజన్, అర్చకులు దేరం మురళీధర్ శర్మ, దేరం లక్ష్మణ్ శర్మ , దేరం సీతారామ శర్మ ,దేరం వేణు శర్మ ,దేరం అనంతరామ శర్మ ,దేరం గోపికృష్ణ శర్మ ,దేరం రఘు శర్మ ,దేరం జయప్రకాష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు శేఖర్ రెడ్డి



**కోయిలకొండ మెజర్ న్యూస్ :** మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,జరగబోయే లోక్ సభ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థి డీకే అరుణ గెలుపు కొరకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. శుక్రవారం ఆయన డీకే అరుణ సమక్షంలో వీరంపల్లి గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డిని పార్టీలో చేర్చడం జరిగిందన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు కార్యకర్తలు పార్టీలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన మొగుతల శాంతమ్మ 56. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు గురువారం రాత్రి మృతి చెందింది విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఉదయం మృతురాలికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు శాంతమ్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ వీరారెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్. గ్రామ అధ్యక్షులు కింగురు చిన్న ఆంజనేయులు నాయకులు పెంటయ్య నరేష్ సైదులు నవీన్ బాలయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక లారీ పట్టివేత : కేసు నమోదు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని వుల్లూరు చెక్ పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ నరసింహా కర్నూలు నుంచి హైదరాబాద్ కు లారీ నడుపుకుంటూ జాతీయ రహదారి గుండా వెళ్తున్నాడు. వుల్లూరు చెక్ పోస్టు దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇసుక లారీని ఉండవల్లి ఠాణాకు తరలించి శుక్రవారం డ్రైవర్ నరసింహాపై కేసు నమోదు చేశారు.

## హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 20,000/- రూ. జరిమానా విధింపు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** శుక్రవారం గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన మొండి బాలరాజు పైన నేరము నిరూపణ అయ్యిందని యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 20,000/- రూ. జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలియజేస్తూ.. కేసు వివరాల ప్రకారం 15 జూన్ 2022న మృతుని భార్య అయిన మొండి కాశమ్మ, పెదకడుమూరు గ్రామం నర్వ మండలం. జీవనోపాధి కోసం హైదరాబాద్ మహాత్మా గాంధీ నగర్, షేక్పేటలో భర్త అయినటువంటి మొండి శ్రీను హైదరాబాదులో ఆటో నడుపుకుంటూ కూలి పని చేస్తూ జీవిస్తుండగా తన భర్తకు, నేరస్తుడైన మొండి బాలరాజ్ కు ఆదే గ్రామంలో వ్యవసాయ పొలం ఉంది. ఇద్దరి మధ్యలో భూమి కోలవగా మొండి కాశమ్మ భర్తకు భూమి ఎక్కువగా వచ్చిందని తేదీ:11 జూన్ 2022న నేరస్థుడు మృతుడు భార్యకు ఫోన్ చేసి భూమి విషయం మాట్లాడుకుందాం ఊరికి రమ్మని పెదకడుమూరు గ్రామానికి వెళ్ళగా పెద్దల సమక్షంలో మాట్లాడదాం అని చెప్పగా పెద్ద మనుషులు పండుగ తర్వాత మాట్లాడదామని చెప్పారు. 14 జూన్ 2022న రాత్రి 9 గంటల 45 నిమిషాలకు మృతుడు తన చెల్లెలు అయిన అనిత తో ఇంటి ముందు మంచంపై కూర్చుని అన్నం తింటుండగా నేరస్థుడు రోకలి బండ తీసుకొని వెనుక నుంచి వచ్చి తల పైన రెండుసార్లు కొట్టగా మొండి శీను చనిపోయినట్లు మృతుడి చెల్లెలు అనిత తన వదినకు ఫోన్ చేసి తెలిపింది. మృతుడు భార్య మొండి కాశమ్మ, నర్వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అప్పటి ఎస్సై ఏం. విక్రమ్ కేసు నమోదు చేసినారు. ఇట్టి కేసును అప్పటి మరికల్ సిఐ రామ్ లాల్ గారు కేసును పరిశోధించి నేరస్తునికి వ్యతిరేకంగా 18 మంది సాక్షులను విచారించి నేరస్తుని పై చార్జిషీటు కోర్టులో వేయగా ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా ప్రస్తుత మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నర్వ ఎస్ఐ కుర్మయ్య మరియు కోర్టు డూటీ ఆఫీసర్ వేణుగోపాల్ సాక్షులకు సమన్సు అందచేయగా బాలకృష్ణ కోర్టులైజన్ ఆఫీసర్, కోర్టుపిసి విజయ్ కుమార్ సహకరంతో సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరచగా నేరస్తునిపై నేరం రుజువు అయ్యి శుక్రవారం రోజున శిక్ష ఖరారు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ..నేరస్తునికి శిక్ష పడటంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అప్పటి సిఐ రామ్ లాల్, ప్రస్తుత సిఐ రాజేందర్ రెడ్డి, అప్పటి ఎస్సై విక్రం, ప్రస్తుత ఎస్సై కురుమయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు వేణుగోపాల్, విజయ్ కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ లను ఎస్పీ అభినందించి త్వరలో వీరికి రివార్డు లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా లారెల్స్ డే వేడుకలు







**అల్లంపూర్ మేజర్ న్యూస్:** స్థానిక అలంపూరు మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా లారెల్స్ డే వేడుకలు జరిగాయి. 2023-23 విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నాగలక్ష్మి బహుమతులు ప్రధానం చేశారు. ఈ వేడుకలో భాగంగా బెస్ట్ స్టూడెంట్ అవార్డులు, అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, ఫిజిక్స్ టాపర్స్, కెమీష్టీ టాపర్స్, బయో టాపర్స్, మ్యాథ్ టాపర్స్, ఐఐటీ టాపర్స్,బెస్ట్ ఇంగ్లీష్ రీడర్స్, బెస్ట్ తెలుగు రీడర్స్, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ ఇంగ్లీష్, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ తెలుగు, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ హిందీ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె యన్ వి రవి ప్రకాశ్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి సర్టిఫికెట్ పాటు, పుస్తకాలను, మెమెంటో లను బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ విద్యాసంవత్సరంలో క్రీడల్లో విశేష నైపుణ్యం చూపించిన విద్యార్థిని, విద్యార్థులకు నాలుగు హౌస్ లుగా విభజించి అనేక ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా హౌస్ లకు క్రికెట్, వాలిబాల్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, కోకో, టెన్నీ కాయింట్, కబడ్డీ, త్రో బాల్ అథెలిటిక్స్ 100, 400 పరుగులు రిలే , బెస్ట్ ప్రిఫెక్ట్, బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద హౌస్, బెస్ట్ హౌస్ ఆఫ్ ద ఇయర్ వీటిలో గెలుపొందిన విద్యార్థులకు సీనియర్ ఉపాధ్యాయులు మెడల్స్, సర్టిఫికెట్ లు, కప్ లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె యన్ వి రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పోటీతత్వం పెరిగిపోయిందని ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి వివిధ పోటీలలో పాల్గొనాలని అప్పుడే సమాజంలో నిలదొక్కుకుంటారనీ ఈసందర్భంగా తెలియజేశారు. ఎవరైతే పోటీనెగ్గి బహుమతులు తీసుకున్నారో వారు భవిష్యత్తు కాలంలో ఇంకా అనేక బహుమతులు పొందాలని కోరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను మనసులో బలంగా నాటుకొని గట్టిగా కృషి చేస్తూ మంచి ఫలితాలు సాధించాలని అవే జీవిత గమనాన్ని నిర్దేశిస్తాయని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ శ్రీ కె యన్ వి రవి ప్రకాశ్ బహుమతులు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన జెడ్పీటీసీ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన మాల శేఖర్,బాబు అన్నదమ్ములు పెబ్బేరుకు వెళ్ళుతూ శ్రీ రంగాపురం శివారు నాగరాలకు మలుపు దగ్గర బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరిగి శ్రీరంగాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన వారిని శ్రీ రంగాపురం మండలం జెడ్పీటీసీ రాజెంద్రప్రసాద్ పరామర్శించి కావాల్సిన వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగుల పరీక్షల కొరకు తెప్పించి పని చేయకుండా మూలకు పడిన సీబిపి మిషన్ గురించి డాక్టర్ తో వాకబు చేసి రోగులకు దాని అవసరం పరిగణనలోకి తీసుకుని ఆ మిషన్ పని చేయడానికి ఏ ఖర్చు అయినా నేను భరిస్తాను అని హామీ ఇచ్చి తక్షణమే అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఆ తరువాత శ్రీ రంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శినీ ఆసుపత్రి కి పిలిపించి పరిశుభ్రత పాటించడానికి గ్రామ పంచాయతీ సిబ్బందినీ ఒక్కరిని రెగ్యులర్ గా పంపించి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శ్రీ రంగాపురం వార్డ్ మెంబర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచందర్, బహుజన రమేష్ లు పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న ఆవుకు వెటర్నరీ డాక్టర్ చే వైద్యం



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిస్సహాయ స్థితిలో లేవ లేని ఆవు గత రెండు రోజులుగా అక్కడే ఉండడంతో బిఆర్కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులుకు ఫోన్ ద్వారా సమాచారం రావడంతో వెంటనే స్పందించి బిఆర్కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు వెటర్నరీ డాక్టర్ యు ఆర్ రమేష్ సూచన మేరకు వెటర్నరీ డాక్టర్ మహబూబ్ పాషా చే వైద్యం అందించడం జరిగింది. వైద్యం అందించిన వెంటనే ఆవు లేచి నడవడం మొదలు పెట్టింది. ఆవు పరిస్థితి బాగోలేదని ఫోన్ ద్వారా సమాచారం అందించిన వారికి మరియు వెంటనే స్పందించిన వెటర్నరీ డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు.

## నామినేషన్ కార్యక్రమానికి తరలిన మక్తల్ పట్టణ కాంగ్రెస్ శ్రేణులు



**మక్తల్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్లా వంశీ చందర్ రెడ్డి నామినేషన్ పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో క్లాక్‌టవర్ దగ్గర కార్నర్ మీటింగ్, ర్యాలీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు.. మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లడం జరిగింది. నామినేషన్ కు వెళ్లిన నాయకులు ఆనంద్ గౌడ్ ,ఏ .రవికుమార్, కావలి తాయప్ప, వాకిటి శ్యామ్, మిస్కిన్ నాగరాజు, కల్లూరి గోవర్ధన్, అసముద్దీన్, వాకిటి కృష్ణ, వడ్డే బాలరాజ్, నర్సింగ్, బురాన్ తరలివెళ్లారు.

## ఉపాధి పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపురం మండల పరిధిలో ఉపాధి పనులు షేర్ పల్లి మరియు జానంపేట గ్రామాలలో చెరువుపూడికతీత పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ నాగేంద్ర పరిశీలించడం జరిగినది. అదేవిధంగా అక్కడ ఉన్న ఉపాధి కూలీలకు కొలతల ప్రకారం మీకు 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయగలరని తెలియజేయడం జరిగినది. ఈ రెండు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు 500 వరకు రావడం జరిగినది. మరియు కూలీలందరికీ డి ఆర్ డి ఓ ఉదయం ఏడు గంటల వరకు పనికి వచ్చి మధ్యాహ్నం 12 గంటల వరకు తప్పనిసరిగా పని చేయాలని డి ఆర్ డి ఓ తెలపడం జరిగినది. ప్రతికూలి ఉదయం తొందరగా వచ్చిన పని కూడా ఎక్కువగా చేస్తే మీకు కూలి డబ్బులు 300 రూపాయలకు పైగా వస్తాయని తెలుపడం జరిగినది. వారందరికీ షేర్ నెట్, మంచినీటి వసతి కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర, ఏపీవో ఘట్టయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికీ జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ కాలనీకి చెందిన వారి కుప్పల రాజు కు 5 రోజులు జైలు శిక్ష, రూ. 50 జరిమానా, రంగారెడ్డి జిల్లా ఆమనగల్ లోని శాంతినగర్ కు చెందిన తాళ్ల రమణ కు రెండు రోజులు జైలు శిక్ష, 500 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు, ఈ కేసులో జూనియర్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కావ్య తీర్పు వెల్లడించినట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అకాల వర్షంతో బొప్పాయి, మామిడి తోటలు, వరి పొలం తీవ్ర నష్టం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పూసల్ పహాడ్ గ్రామంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బొప్పాయి తోట మామిడి తోట, వరి పొలాలకు తీవ్ర నష్టం కలిగింది. పూసల్ పహాడ్ గ్రామానికి చెందిన రైతు బసిరెడ్డి బొప్పాయి తోట మొత్తం ఈదుల గాలికి విరిగిపోవడం వల్ల సుమారుగా 5 లక్షల నష్టం సంభవించిందని తెలిపాడు. అదే గ్రామానికి చెందిన కొల్లంపల్లి లింగారెడ్డి నాలుగు ఎకరాలలో మామిడి తోట వర్షానికి మామిడికాయలు నేల పాలు అయ్యాయి. సుమారుగా రెండు లక్షల నష్టం వాటిల్లిందని రైతు తెలిపాడు. అదే గ్రామానికి చెందిన కుమ్మరి రవి తన వరి చేను అకాల వర్షానికి గాలికి రెండెకరాల వరిచేను మొత్తం నేల పాల అయిందని రైతు ఆవేదనకు గురయ్యాడు. అకాల వర్షం వచ్చి తోటలు పొలాలు తీవ్ర నష్టం సంభవించినప్పటికీ అధికారులు మాత్రం రాలేదని రైతులు వాపోయారు. అకాల వర్షానికి దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి జీకే ఆర్ ఫౌండేషన్ అండ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం నాగన్న పల్లె గ్రామం వాస్తవ్యులు హరిజన్ శంకరయ్య తండ్రి కోట్ల రాజన్న గారి ఇల్లు పైకప్పు భాగం బుధవారం భారీ వర్షం మరియు ఈదురు గాలుల వలన శంకరయ్య గారి ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమైన కారణంగా జీఎంఆర్ గారి ఆదేశానుసారం జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ వారి కుటుంబాన్ని పరామర్శించి పైకప్పు సరి చేసుకోవడానికి 5000. రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి శ్రీకాంత్ రెడ్డి . సైబర్ శ్రీనివాస్ తునకల బాలయ్య కావలి నాగరాజు .వెంకటయ్య గారు సాయిలు చెన్నయ్య గారు. రమేష్ . వెంకన్న మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది..

## పట్టణంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలో ఓటు హక్కు పై శుక్రవారం తహసిల్దార్ ఇబ్రహీం అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి ప్ల కార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి పాలమూరు చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా తహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు, ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు, కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21న లింగాలలో అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు

**లింగాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల శుభ సందర్భంగా రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత ఒంగోలు జాతి అంతర్రాష్ట్ర స్థాయి 6 పళ్ళ విభాగము బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ తెలిపారు. 21 ఆదివారం రోజున 6 పళ్ళ విభాగం పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రథమ బహుమతి బాహుమతి 45వేలు,ద్వితీయ స్థానానికి 35 వేల రూపాయలు 3 వ బహుమతిగా 25 వేలు, 4 బాహుమతి15 వేలు, 5 బాహుమతిగా10 వేలు, ప్రత్యేక బహుమతిగా 5 వేల రూపాయలు నగదు బహుమతులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. 6 పళ్ళ ఏడ్ల జత యజమానులు ఈ పోటిలో పాల్గొనవలసిందిగా కోరారు. కన్వనర్ మందాడి చితంబర్ రెడ్డి, గోసాయి హరిప్రసాద్, గిడ్డయ్య నాయుడు,వ్యాఖ్యతలు గోపాల్, నరేష్ సెల్ నెంబర్ 79819 27785 సంప్రదించాలని కోరారు. 22న సేద్యపు విభాగపు బండలాగుడు పోటీలు 23న ట్రాక్టర్స్ రివర్స్ గేరు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆసక్తిగలవారు పాల్గొనవలసిందిగా కోరారు.

## ప్రీ స్కూల్ విద్యార్థులతో గ్రాడ్యుయేషన్ డే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణం ఇంద్రానగర్ అంగన్వాడీ సెంటర్‌లో 5సంవత్సరాలు కంప్లీట్ చేసుకున్న ప్రీస్కూల్ బాలబాలికలతో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ప్రీస్కూల్ కంప్లీట్ చేసుకున్న పిల్లలకు ప్రైమ రీ స్కూల్ జాయినింగ్ కోసం ప్రీస్కూల్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ సంద ర్భంగా డిడబ్ల్యూఓ జరీనా భేగం, సీడీపీఓ మెహరున్నీసా భేగం మాట్లాడు తూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడికి పంపడం వల్ల పౌష్టికాహారం తో పాటు ఆట,పాటల ద్వారా విద్యను అందిస్తారని, ఈ వయస్సులో పిల్లలు ఏది నేర్చుకొన్నా వారివద్ద మెదడులో నిక్షిప్తమై జీవితాంతం గుర్తుండే అవకాశాలు ఉంటాయన్నారు . గ్రాడ్యుయేషన్ డే రోజు బాలలు వారి జివితం లో తీసుకునే మొదటి పట్టా అని అన్నారు. సూపర్ వైజర్ సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శారద, ఎమ్ ఎల్ హెచ్ పి శ్వేత, అంగన్ వాడీ టీచర్స్ విజయ కుమారి, యాదమ్మ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## లింగన్వాయ్ లో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం - అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లింగన్వాయి గ్రామంలో ఈనెల 22.04.2024 అనగా సోమవారం నాడు సాయంత్రం అందాజా 06:00 గంటలకు గౌరవ జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ, ఆదేశాల మేరకు అలంపూర్ ఎస్సై గారి ఆధ్వర్యంలో అలంపూర్ మండలంలోని లింగన్వాంయి గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో ప్రతి పత్రిక విలేకరులు పాల్గొనగలరని మనవి. ఈ ప్రోగ్రాంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు తెలిపారు.

## మత్తడి దుంకే చౌవుట చెరువుల్లో తేలిన మైదాన ప్రాంతం



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** పెంట్లవెల్లి మండల కేంద్రం లోని ఎప్పుడు నిండుకుండ లాగా వుండే పెంట్లవెల్లి చౌవుట చెరువు గత వర్షాకాలంలో వర్షాభావం వల్ల ఇప్పుడు తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల చెరువులో నీళ్లు లేకపోవడంతో తేలిన మైదాన ప్రాంతంలో సాయంకాలం వేల యువకులు ఆటలాడుకుంటున్న వేళ.

## మాదిగల పక్షపాతి కాంగ్రెస్సే

- మోడీ మళ్ళి వస్తే రిజర్వేషన్లు ఉండవు
- రాజ్యాంగానికి పెను ముప్పు
- మందకృష్ణ ఏం ఆశించి బిజెపి పంచన చేరారు
- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగలకు సామాజిక న్యాయం చేసేందుకు ఈ పరిస్థితులు ఒక కాంగ్రెస్ పార్టే పెద్ద దిక్కు అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ మాదిగల పక్షపాతి అని అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లో ఆయన మీడియ సమావేశంలో మాట్లాడారు. మాదిగలకు రాజకీయ పరంగా అనేక అవకాశాలు కల్పించిన కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వెయ్యాలని ఆయన కోరారు. మళ్ళి పొరపాటున బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాదిగల రిజర్వేన్లకు ఎసరు వస్తుందన్నారు. అదే విధంగా రాజ్యాంగానికి పెను ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఎబిసిడిల వర్గీకరణకు పోరాటం చేస్తున్న మందకృష్ణ ఏం ఆశించి బిజెపి పంచన చేరారో అర్థం కావడంలేదు అన్నారు. ఎంతో క్లిష్టమైన కాశ్మీర్ సమస్యను చిటికెలో పరిష్కరించి, రైతులకు చేటు జరిగే నల్ల చట్టాలు తీసుకొచ్చిన, పెద్దనోట్లను రాత్రికి రాత్రే రద్దు చేసిన ప్రదాని మోడీ 30 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను ఎందుకు పరిష్కరించడం లేదో జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐదు నామినేషన్లు దాఖలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి 5 నామినేషన్లు దాఖలయ్యాయి స్వతంత్ర అభ్యర్థిగా హరిందర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, బి.అర్.ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి తరఫున ప్రతి పాదకులు టి.శ్రీధర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థి గా ఎస్. సరోజనమ్మ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున చల్లా వంశీచంద్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు ను దాఖలు చేయగా, ఉమా శంకర్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్ వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## నేడు బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలో నేడు ఉదయం 11 గంటలకు మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఉంటుంది అని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కావున ఈ సమావేశానికి మహబూబ్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస రెడ్డి, ఏడు మండలాల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు, శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రివర్యులు, ఆల వెంకటేశ్వర్ రెడ్డి దేవరకద్ర మాజీ శాసనసభ్యులు, ఎస్ రాజేందర్ రెడ్డి నారాయణపేట మాజీ శాసనసభ్యులు, లక్ష్మారెడ్డి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, అంజయ్య యాదవ్ షాద్నగర్ మాజీ శాసనసభ్యులు, పట్నం నరేందర్ రెడ్డి కొడంగల్ మాజీ శాసనసభ్యులు, ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు కావున నర్వ మండల బి.ఆర్‌ఎస్ పార్టీ నాయకులందరూ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- అధికారులు అంకిత భావంతో పని చేసినప్పుడే అభివృద్ధి
- పకడ్బందీగా ఉపాధిహామి పనులను చేపట్టాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**లింగాల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ లక్ష్యం సిద్ధించేలా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధంతో అంకితభావంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్న దశలో అధికారులపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నదని అన్నారు. గ్రామ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ గ్రామాలలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు తమ దృష్టికి వచ్చే సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకోవాలని అన్నారు. కొందరు గ్రామ కార్యదర్శులు గ్రామాలలో సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వానికి అప్రతిష్ట చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం కాదని, వారి పద్ధతి మార్చుకోకపోతే శాఖపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. వలసల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం పర్చుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అన్నారు. ఎండలు తీవ్ర రూపం దాల్చుతుండడంతో ఉదయం ఎండ ప్రారంభం కాకముందే పనులు ప్రారంభించి విధంగా చూడాలన్నారు.జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డ్ కల్పించి, ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఉపాధి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకం పనుల పట్ల శ్రద్ధ వహిస్తూ వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ లక్ష్యం సిద్ధించే విధంగా నర్సరీలలో మొక్కల పెరుగుదలకు జరిగేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ,వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, ఎంపీడీవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు నీటిని అందిస్తాం

- మున్సిపల్ కమిషనర్ సరస్వతి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీలో ఆయా వార్డులలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ చర్యలను చేపడుతున్నామని అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి తెలిపారు. శుక్రవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీ లోని ఆయా వార్డులలో నెలకొన్న తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా పరిశీలించారు. గురువారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అలంపూర్ లోని నెలకొన్న తాగునీటి సమస్య పైన విస్తృతంగా ఆయా కాలనీలలో పర్యటించి త్రాగునీటి సమస్యను గుర్తించడంతో అల్లంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని త్రాగునీటి కొరకు నిధులు ఎంతైనా ఖర్చు చేయడం జరుగుతుందని మునిసిపల్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా త్రాగునీటి అందించాలని మునిసిపల్ కమిషనర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం రోజు కమిషనర్ సరస్వతి ఏఈ మేఘనాథ్ గౌడ్, సిబ్బంది ఆయా కాలనీలలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు ఒకటో వార్డులోని ట్రాక్టర్ల ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అలాగే న్యూ ప్లాట్స్ కాలనీలో చెడిపోయిన బోరుబావిని మరమ్మతులు చేసేందుకు వెంటనే చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ సరస్వతి ఏఈ మేఘనాథ్ గౌడ్లు తెలిపారు న్యూ ప్లాట్స్ కాలనీలో ఉన్న బోరున పరిశీలించి చెడిపోయిన బోరును వెంటనే మరమ్మతులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీకే అరుణమ్మ గెలుపు తథ్యం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా మహబూబ్నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ ధర్మానాయక్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కార్యాలయంలో నారాయణపేట నియోజకవర్గం ఎస్టి మోర్చా ముఖ్య నాయకుల సమావేశం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు పాండు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్లమెంట్ ఇంచార్జ్ ధర్మానాయక్ ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణపేట జిల్లా ఇంచార్జ్ కేతావత్ భాస్కర్ నాయక్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు రాందాస్ నాయక్ మన్యంనాయక్ రవి నాయక్ శంకర్ నాయక్ జ్యోతియా నాయక్ మరియు ఠాగూర్ నాయక్ మరియు శీను నాయక్ తదితరులు పార్లమెంటు ఎలక్షన్లో ఇంటింటి తండాల్లో గుడాల్లో వీధుల్లో ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించి డీకే అరుణమ్మను అధిక మెజార్టీతో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నిర్ణయించినారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456